RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 61 పేజీలు : 6 గురువారం 05 సెప్టెంబర్ 2024

Digital Edition


## ప్రజలపై చంద్రబాబుకు కనికరం లేదు

### మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ వాక్య



**మన సాక్షి గొంతుక డెస్క్**

వరద బాధితుల్ని ఆదుకునేందుకుముఖ్యమంత్రి చంద్రబాబు ఏం చేయడం లేదని.. అసలు ప్రణాళికబద్ధంగా వ్యవహరించి ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. రాజరాజేశ్వరి పేట వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన.. బాధితులనుపరామర్శించారు. అనంతరం.. చంద్రబాబు సర్కార్ అలసత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వర్షాలు, వరదల గురించి ముందస్తు సమాచారం ఉంది. అయినా కాస్తో కూస్తో ఆదుకునే ప్రయత్నమూ చేయలేదు. ఎక్కడా రిలీఫ్ క్యాంపు లేవు. ప్రజలపై చంద్రబాబుకు కనికరం లేదు. విజయవాడలో ఏ కాలనీకి వెళ్లినా.. ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వరదతో చంద్రబాబు ఇల్లు మునిగిపోయింది. తన ఇంట్లో ఉండే పరిస్థితి లేదు కాబట్టే కలెక్టరేట్ కార్యాలయంలో ఉండి బిల్డప్ ఇస్తున్నారు.గతంలో మా ప్రభుత్వంలో ఇలాంటి దుస్థితి ఏనాడూ కనిపించలేదు. మా హయాంలో గోదావరికి వరదలొస్తే.. 40 వేలమందికి 30 వేల మందిని రిలీఫ్ క్యాంపుకు తరలించాం. ఆ టైంలో ముందుగానే రిలీఫ్ క్యాంపు ఏర్పాటు చేశాం. వలంటీర్లు ముందుగానే అప్రమత్తం అయ్యేవారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అంతా కలిసి రిలీఫ్ క్యాంపుకు తరలించేవాళ్లు. వరద ప్రభావం తగ్గాక.. ఉత్త చేతులతో పంపకుండా తక్షణ పరిహార సొమ్మును పంపించాం.ఇప్పుడు ముందస్తు సమాచారం ఉన్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సమీక్ష జరిపి.. సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించి ఉంటే.. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఉంటే ఇంతటి పరిస్థితి ఉండేది కాదు. నాలుగు నెలల్లో అధికారులందరినీ మార్చేశారు. ఇప్పుడు అధికారుల్ని తప్పుబడుతున్నారు. తాను చేసిన తప్పులకు అధికారులను బలి చేస్తూ చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన తప్పును హుందాగా ఒప్పుకోవాలి. వలంటీర్ వ్యవస్థ ఉంటే ఇలా ఉండేది కాదు అన్నారు.

## ఆదిత్యానాథ్, అఖిలేష్ యాదవ్ మధ్య మాటల యుద్ధం



**మన సాక్షి గొంతుక డెస్క్**

యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్,ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అమాయకులను, ప్రత్యర్థులను టార్గెట్ చేసేందుకు యూపీ ప్రభుత్వం బుల్డోజర్లను నడుపుతోందని, 2027 అసెంబ్లీ ఎన్నికల అనంతరం బుల్డోజర్లు గోరఖ్పూర్ మళ్లుతాయని యోగి టార్గెట్గా అఖిలేష్ యాదవ్ విమర్శలు గుప్పించారు. బుల్డోజర్లకు మెదడు అవసరం లేదని, స్టీరింగ్ ఉంటే చాలని అన్నారు.బుల్డోజర్ స్టీరింగ్ను యూపీ ప్రజలు మార్చేస్తారని యోగిపై విరుచుకుపడ్డారు. అయితే అఖిలేష్ వ్యాఖ్యలకు యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ దీటుగా బదులిచ్చారు. బుల్డోజర్ను హ్యాండిల్ చేసే ప్రతిఒక్కరికీ ఆ సామర్థ్యం, సత్తా ఉండవని వ్యాఖ్యానించారు. బుల్డోజర్ ను నిర్వహించాలంటే హృదయం, మనసు రెండూ అవసరమని స్పష్టం చేశారు. దమ్ము, అంకితభావం కలిగిన వారే ఇలాంటి టాస్కను నెగ్గుకురాగలరని పేర్కొన్నారు.

ఇవాళ వీరు సరికొత్త రూపంలో ప్రజలను తప్పుదారిపట్టించేందుకు వస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరి చేతులు బుల్డోజర్కు ఫిట్ కావని చెప్పుకొచ్చారు. అల్లరి మూకల ముందు సాగిలపడే వారు బుల్డోజర్ ముందు నిలవలేరని ఎద్దేవా చేశారు. సుల్తాన్ కావాలనే వారి కలలు ఫలించబోవని అఖిలేష్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ యోగి పేర్కొన్నారు. ఎస్పీ హయాంలో అఖిలేష్ యాదవ్, శివపాల్ యాదవ్ దోపిడీ యదేచ్ఛగా సాగిందని ఆరోపించారు. వాటాల కోసం ఊర్లను పంచుకున్నారని, మనుషులను తినే తోడేళ్ల వలే 2017కు ముందు పాలన సాగిందని యోగి ఆదిత్యానాథ్ దుయ్యబట్టారు.

## ఫార్మ్ హౌస్ దాటని బీఆర్ఎస్ పార్టీ పెద్దలు

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**మన సాక్షి గొంతుక డెస్క్**

వరదలపై మంగళవారం ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను పొంగులేటి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.వరదల్లో కారు కొట్టుకుపోయి చనిపోయినసైంటిస్టు నునావత్ అశ్విని కుటుంబాన్ని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసిక్యాబినెట్ సహచర మంత్రులంపరామర్శించి, భరోసా కల్పించాం. కనీసంచనిపోయిన కుటుంబాలనుపరామర్శించాలన్న సోయి కూడా బీఆర్ఎస్పెద్దలకు లేకపోవడం దురదృష్టకరం.ఆనాడు 2022 లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వచ్చిన భారీ వర్షాలు, వరదలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వారి వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి వర్షాలు క్లౌడ్-బరస్ట్, విదేశి కుట్ర అంటూ మతిలేని ప్రకటనలు చేసిన బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత ఎక్కడిదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. విదేశీ కుట్ర అని ఫార్మ్ హౌస్ దాటని బీఆర్ఎస్ పార్టీ పెద్దలు ఈరోజు వరదల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆనాడు ప్రకృతిపరంగా కురిసిన వర్షాలను కూడా కుట్రకోణంలో చూసిన ఆ పెద్దమనిషి ఆ దొరవారి అల్లుడు హరీష్ రావు కూడా ఇప్పుడు వచ్చిన వర్షాలను కుట్ర కోణంలోనే చూస్తున్నారా అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.జైలు నుండి వచ్చిన బిడ్డను ఆశీర్వదించడానికి ప్రతిపక్ష నేత కేసీఆర్ కు సమయం ఉంటుంది కానీ, వరద కష్టాల్లో ఉన్న ప్రజలను పరామర్శించడానికి గడప దాటడం లేదు. పదేండ్ల పాలన అనుభవంతో ప్రతిపక్ష నేత కేసీఆర్ ఒక సలహానైనా సూచననైనా చేస్తారని భావించామని, కానీ ఆయన పెదవి కూడా విప్పకపోవడం దురదృష్టకరం. ఇంకా ఆయన కుమారుడు కేటీఆర్ అమెరికాలో ఉండి, ఇక్కడ ఏమి జరుగుతుందో తెలియకుండా, అజ్ఞానంతో ఇష్టం వచ్చినట్లు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఆయన ఎందుకు అమెరికా వదిలి రావడం లేదు ? అధికార పార్టీని తిట్టడమే ప్రతిపక్ష పార్టీ పని అన్నట్టుగా మా మీద దాడి చేస్తున్నారు. ఓటు వేసిన వేలుకు సిరా చుక్క కూడా తొలిగిపోయిందో లేదో అప్పటినుంచే దాడి మొదలుపెట్టారు. పది సంవత్సరాలలో విపత్తుల నిర్వహణ (డిజాస్టర్ మేనేజ్మెంట్) విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఒక్క నాడైనా ప్రకృతి విపత్తులమీద సమావేశం నిర్వహించారా ? దాన్ని బలోపేతం చేయాలన్న ఆలోచన చేశారా ? దాన్ని బలోపేతం చేసి ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేదా.

## జేసీబీలో ప్రయాణిస్తూ వరద బాధితుల పరామర్శ



**మన సాక్షి గొంతుక డెస్క్**

నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు నాలుగో రోజు పర్యటించారు. వాహనాలు వెళ్లలేని ప్రాంతాల్లో జేసీబీలో ప్రయాణిస్తూ వరద బాధితులను పరామర్శించారు. ఆహారం, తాగునీరు అందుతుందా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా ఇస్తూ పర్యటన కొనసాగించారు. మరోవైపు వరద తగ్గడంతో బురద తొలగించే పనులు కొనసాగుతున్నాయి. ఫైరింజన్లు, పొక్లెయినర్లు, టిప్పర్ల సాయంతో వ్యర్థాలను తొలగిస్తున్నారు.వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అంబులెన్సును పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరపునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## తెలంగాణ లో హైడ్రా పై ప్రశంసలు

### ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**మన సాక్షి గొంతుక డెస్క్**

తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ని ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు.. ఐపిఎస్ రంగనాథ్ సారథ్యంలో హైడ్రా ఏర్పాటు చేసి మంచిపని చేశారంటూ కితాబు ఇచ్చారు.. విజయవాడలో నేడు పవన్ మీడియాతో మాట్లాడుతూ, చెరువులలోనే ఇళ్లు కడితే నీళ్లు ఎక్కడికి వెళతాయని ప్రశ్నించారు.. హైడ్రా ఏర్పాటుతో హైదరాబాద్ లోని చెరువులకు చెర వీడుతుందంటూ వ్యాఖ్యానించారు. అసలు అక్రమ నిర్మాణాలు జరగకుండా అడ్డుకుంటే.. ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. హైడ్రాలాంటివి కచ్చితంగా ఉండాలని అన్నారు. ఎపిలో కూడా అటువంటి వ్యవస్థ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తానని అన్నారు పవన్ కల్యాణ్.

## దోషులను కఠినంగా శిక్షిస్తాం : మంత్రి సీతక్క



**మన సాక్షి గొంతుక డెస్క్**

ఆసిఫాబాద్ జిల్లాలో ఆటో డ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడి గాంధి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మహిళను మంత్రి సీతక్క పరమార్శించారు. బాధితురాలికి అందుతున్న చికిత్సపై ఆరా తీశారు.ఆసిఫాబాద్ జిల్లాలో ఆటో డ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడి గాంధి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మహిళను మంత్రి సీతక్క పరమార్శించారు. బాధితురాలికి అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. హాస్పిటల్ నుంచే జిల్లా ఎస్పీతో మాట్లాడారు. నిందితుడిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటామని హామీనిచ్చారు. నిందితులు ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు.దాడి ఘటన వెలుగులోకి రాగానే నిందితుడిని అరెస్టు చేసాం. నిందితుడికి కఠిన శిక్ష పడేలా ఇప్పటికే చర్యలు చేపట్టామన్నారు. జైనూరు ఆదివాసీ యువత సంయమనంతో ఉండాలని కోరారు. ఆందోళన అవసరం లేదు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని భరోసానిచ్చారు. కాగా, ఆటో డ్రైవర్ దాడిలో మహిళ గాయపడటంపై జైనూర్లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి

# సీజనల్ వ్యాధుల సర్వేకు సహకరించాలి

## గ్రామీణ సుశ్రుత వైద్యులు



సెప్టెంబర్ 4 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాలల్లో ఏ ఎన్ ఎం లు,ఆశా కార్యకర్తలు ఇంటింటికి నిర్వహిస్తున్న జ్వరం సర్వేకి గ్రామీణ వైద్యులు వారికి సహకరించాలని కోరారు,మీ దగ్గరకు జ్వరంతో బాధపడుతూ వచ్చే వ్యక్తుల వివరాలను వారికి అందజేయాలని అన్నారు,సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వ అధికారులతో గ్రామీణ వైద్యులు మమేకమై వారికి తోడుగా పని చేయాలని పిలుపునిచ్చారు,ప్రజల ఆరోగ్యమే ముఖ్యం కాబట్టి జ్వరంతో ఎవరు వచ్చిన కొంచెం సీరియస్ గా కనిపించిన వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని 108 సేవలను కూడా వినియోగించుకోవాలని గ్రామీణ వైద్యులను కోరారు,

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి**
**బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి,ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ హాజరై, ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, మండల ఉపాధ్యక్షులు పెండెం నాగేష్, మండల ప్రధాన కార్యదర్శి నవీన్ ,ఎస్సీ మోర్చా సురేష్, కేశయ కిసాన్ మోర్చా అధ్యక్షులు నిల కనకయ్య, మీనయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం కోటి రాజు, తదితరులు పాల్గొన్నారు.



## పోచన్నపేటలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సభ్యత్వ కార్యక్రమాన్ని బిజెపి కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూకంటి గణేష్, గద్ద రాజు ,జంధ్యాల సురేష్, రవీంద్ర చారి, కుక్కల కొండ వెంకటేష్, సాంబయ్య, రాజశేఖర్ రవి ,శ్రీకాంత్, శశికాంత్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, సతీష్ శ్రీధర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి**
**బచ్చన్నపేట మండలం.**

**జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిసాల్వపూర్ గ్రామ పంచాయతీ లో పనిచేసే సిబ్బంది అయిన దేవి శ్రీనివాస్ వాళ్ళ తల్లి దేవి యాదమ్మ ,అనారోగ్యంతో మరణించిన ఈవిషయం తెలుసుకొని బోయిని కొండ స్వామి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.**

# కార్యకర్తలను,ల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి .

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లోనీగంగాపురం గ్రామం లో యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ ప్రధాన కార్యదర్శి బంధారం క్రాంతి సోదరుడు బంధారం భాస్కర్ అనారోగ్యం తో మరణించగా విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వెంటనే విషయాన్ని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి తెలియజేయగా వారు వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి వారికి భరోసా ఇచ్చారు,తక్షణమే వారి కుటుంబానికి 10.000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖా అధ్యక్షులు నర్సింహులు ,మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ఇలా..ప్రయాణం ఎలా...?

**బస్సులు రావు**
**పాఠశాలలకు,కళాశాలలకు వెళ్లలేక..**
**రోడ్డు మరమ్మత్తులు చేపట్టి,బస్సులను**
**యధావిధిగా నడిచేలా చూడాలి.**
**ఏఐఎస్ఎఫ్.డివిజన్ సభ్యుల డిమాండ్.**



**మన సాక్షి గొంతుక :షాద్ నగర్ ప్రతినిధి**



చిన్న వర్షం పడితే చాలు రోడ్డంతా జలమయం అవుతుంది.ఈ రోడ్డు మీద నుంచి ప్రయాణం సాగించాలంటే ఆయా గ్రామాల ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వివరాల్లోకి వెళ్తే,,,షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడ మండలం జాకారం గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మాయంగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు.తద్వారా,బస్సులు రావడంలేదని విద్యార్థులు,గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. రోడ్డు బాగాలేదు బస్సులు రావడం లేదని విద్యార్థుల ద్వారా తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్. డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్ తన బృందంతో కలిసి రోడ్డు పరిస్థితిని పరిశీలించారు. "లి మీడియాతో మాట్లాడుతూ,,,షాద్ నగర్ నుండి పీర్జాపూర్ వరకు బస్సు వస్తుంది కానీ రోడ్డు బాగా లేనందువల్ల ఘణపురం,చింతకుంట తండా,ముష్టిపల్లి తండా,గుంజలపాడ్ మీదుగా వెళ్లే ఆర్టీసీ బస్సులు రావడంలేదని తద్వారా పాఠశాలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులకు,పట్టణానికి వివిధ పనుల మీద వెళ్లే ప్రజలకు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ముఖ్యంగా చింతకుంటకు వెళ్లాలంటే విద్యార్థులు ప్రజలు భయపడుతున్నారని అన్నారు.రోడ్డంతా గుంతలు గుంతలుగా ఏర్పడి ఉండడంతో ఈ రోడ్డుపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.ఈ రోడ్డున మరమ్మత్తులు చేయాలని గతంలో చాలా సార్లు ఆయా గ్రామాలు ప్రజలు వేడుకున్న అధికారులు అవేవీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డును సందర్శించి,మరమ్మత్తులు చేయాలని అధికారులకు ఆదేశించాలని గ్రామాల విద్యార్థులు,గ్రామ ప్రజలు కోరుతున్నారు. రోడ్డును పరిశీలించిన వారిలో కుమార్,సంతోష్,శ్రీను,సునీల్, సంతోష్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే పల్లా చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మనసాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన 9 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను జనగామ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా వారికి చెక్కులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వారికి సీఎంఆర్ఎఫ్ బిల్లు ఆర్థికంగా అండగా నిలుస్తుందని సిఎంఆర్ఎఫ్ ఇప్పించడం జరిగిందని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు సిద్ధారెడ్డి, నందనం, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో శంషాబాద్ మున్సిపాలిటీ

## మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి



**సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కౌన్సిలర్ ఆయిల్ కుమార్**

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**





రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీలోని 6వ వార్డు, పాత గొల్లపల్లి రోడ్డు నుండి కాజీ గల్లీ వరకు శంకర్ మట్ రోడ్ మీదుగా సుమారు 25 లక్షలతో ప్రధాన రోడు పనులు ప్రారంభం అయినది.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, సహకారంతో నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన నాయకులు ఆయిల్ కుమార్. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,శంషాబాద్ మున్సిపాలిటీకి అత్యధిక నిధులు కేటాయించడం జరుగుతుందని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి జరుగుతుందని.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ స్థానిక కౌన్సిలర్ ఆయిల్ కుమార్. నాకు సౌకరిస్తున్న 6వ వార్డు ప్రజలు యువకులకు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్ ఈ పోషణ్ మాహ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



పోషణ్ మాసంలో భాగంగా జనగామ జిల్లా సంక్షేమ అధికారిని జె.జయంతి మాట్లాడుతూ.. రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్ ఈ పోషణ్ మాహ్ ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు.సెప్టెంబర్ 3 నుంచి 30 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఇందులో భాగంగా అంగన్వాడీ చిన్నారుల బరువు, ఎత్తు కొలతలు చిన్నారులచే కథలు చెప్పుట,0-5 ఏళ్ల పిల్లల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, తక్కువ బరువు ఉన్న పిల్లలను ఆర్బీఎస్కే బృందాలు గుర్తించాలని ఆదేశించారు.ఆశాలు, ఏఎన్ఎంలు తక్కువ బరువు ఉన్న చిన్నారుల ఇళ్లను సందర్శించి,పిల్లల తల్లిదండ్రులకు తాగునీరు,చేతుల శుభ్రత,శానిటేషన అలాగే పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించాలని, రక్తహీనత పై మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని,వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్యలక్ష్మి కింద బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని,వంటల పోటీలు, న్యూట్రీ గార్డెన్లను ఏర్పాటు చేయాలని,పిల్లల,మహిళా సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి,అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి,జెండర్ స్పెషలిస్ట్ పవిత్ర, ఏఎన్ఎం లు,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# జనగామలో ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం షాట్ ఫిలిం పార్ట్ 3 చిత్రీకరణ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(సెప్టెంబర్ 4):**



కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ(సిసిసి జనగామ)యూట్యూబ్ ఛానల్ లో ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం పార్ట్ 3 షాట్ ఫిలిం బుధవారం జనగామ జిల్లా పరిసర ప్రాంతాలలో చిత్రీకరణ చేశారు.ఒక మద్యతరగతి కుటుంబంలో అమ్మాయి వివాహం కోసం తల్లిదండ్రులు పడే ఆరాటం పార్ట్3 ఈ షాట్ ఫిలింలో చిత్రీకరణ చేశారు.కథా రచన దర్శకత్వం విలేజీ శ్రీను,డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్,కెమెరా అసిస్టెంట్ భాను, నిర్మాతలు జి.కృష్ణ,నటీనటులు యూట్యూబ్ నటీనటులు విలేజీ శ్రీను, ప్రియా శర్మ, జి.కృష్ణ,అయిలా సోమనర్సింహచారి,కొట్టె శ్రీలత,లగిశెట్టి ప్రభాకర్,గొలుసుల ఎల్లయ్య,చిలుమోజు దక్షిణామూర్తి,మల్యాల జనార్దన చారి,అయిలా శంకర్,సంగొజు సాయికుమార్, అంబాల శ్రీనివాసగౌడ్ తదితరులు నటించారు.కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి చక్కని సందేశాన్ని ఇచ్చారు.ఈ ఛానల్ లో తొలిసారిగా విడుదల చేసిన ఈ షాట్ ఫిలిం పార్ట్ 1,2 కు విశేషమైన ఆదరణ స్పందన వస్తుందని,అలాగే ఈ పార్ట్ 3 ను కూడా అందరు వీక్షించాలని, లైక్,కామెంట్,షేర్ చేయాలని,తప్పకుండా ఛానల్ ను సబ్స్క్రయిబ్ చేసుకోవాలని కార్యనిర్వాహకులు జి.కృష్ణ కోరారు.

# దివ్యాంగులు సదరం క్యాంపు కోసం

## మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్.వసంత**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

దివ్యాంగులు సదరం క్యాంపు లో పాల్గొనేందుకు మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్.వసంత తెలిపారు.సదరన్ క్యాంపులో మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే వారికి రెన్యువల్స్ 65 ఉన్నాయన్నారు.ఈనెల 17,19,24, 26 తేదీలలో ఆర్థోపెడిక్ 40 ఉన్నాయని,అలాగే ఈనెల 20 తేదీన దృష్టిలోపం కు సంబంధించి రెన్యువల్సు 5 ఉన్నాయని, అదేవిధంగా 27వ తేదీన వినికిడి లోపంతో ఉన్నవారికి 20 ఉన్నట్లు తెలిపారు. రెన్యువల్ చేసుకునే వికలాంగులకు 6 తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మీ సేవలో సదరం స్లాట్ బుకింగ్ అందుబాటులో ఉంటుందన్నారు.వికలాంగులు కొత్తవారికి మీ- సేవలో స్లాట్ బుకింగ్ నిరంతర ప్రక్రియని,అందుబాటులో ఉన్న మీ-సేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ ప్రతిరోజు ఉంటుందన్నారు.ఈనెల 10,12,17,19,24,26 తేదీలలో ఆర్థోపెటిక్ కొత్తవారు 420 కి, అదేవిధంగా ఈనెల 20వ తేదీన దృష్టిలోపం ఉన్నవారు 35 మంది, 27వ తేదీన వినికిడి లోపం ఉన్నవారు 40 మంది, మొత్తం 495 మంది దివ్యాంగులు కొత్తవారు, వెయిటింగ్ లిస్టులో ఉన్నవారు మీసేవ ద్వారా సదరం స్లాట్ బుక్ అయిన అనంతరం వారి మొబైల్ కు మెసేజ్ వస్తుందని ఆయా తేదీలలో సదరం క్యాంపు జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, జనగామ లో హాజరు కాగలరని కోరనైనది.స్లాట్ బుకింగ్ చేసుకున్నవారు మీ సేవ రసీదు తో పాటు ఆధార్ కార్డు,ఫోటో, వైద్యుల రిపోర్టు ,ఎక్రేలు వంటివి వెంట తెచ్చుకోవాలన్నారు.అనర్హులైన వికలాంగులు ప్రస్తుత వాస్తవ వికలాంగత్వాన్ని వైద్యుల దృష్టికి తీసుకువచ్చి అప్పిలేట్ కొరకు ప్రభుత్వ జనరల్ హాస్పటల్ జనగామ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# సి పి ఎస్ ను రద్దు చేయాలి

**ఐఎన్టియుసి యూనియన్ జిల్లా నేత జయప్రకాష్ డిమాండ్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జోగులాంబ గద్వాల జిల్లా:**

కా%శీ%ట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ ను ( సిపిఎస్) రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను ( ఓపిఎస్) అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐఎన్టియుసి) జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరించాల్సిన ప్రభుత్వం కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేయకుండా యునైటెడ్ పెన్షన్ స్కీమ్ ను (యు పి సి) తీసుకొనిరావడం పట్ల ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.కాంట్రి బ్యూటర్ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానం వలన ఉద్యోగ విరమణ తరువాత ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. సిపిఎస్,యుపిఎస్ విధానం లను అమలు చేయకుండా,పాత పెన్షన్ స్కీమ్ నే తిరిగీ పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును పోరాడి గెలిచిన ఏబీవీపీ నాయకులు




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

గతంలో జనగామ జిల్లాకు మెడికల్ కళాశాల కావాలని ఏబీవీపీ జనగామ నాయకులు అనేక శాంతియుత ఉద్యమాలు నిర్వహించగా జనగామ కు గత ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చిన సందర్భంలో మెడికల్ కళాశాల కావాలని ఆకాంక్షను బలంగా వినిపించిన విద్యార్థి నాయకులపై గత ప్రభుత్వం అక్రమ కేసులను గత రెండు సంవత్సరాలుగా విద్యార్థి నాయకులు కోర్టుకు హాజరవుతూ వచ్చారు.ఈ యొక్క కేసును ఏబీవీపీ పూర్వ కార్యకర్త ప్రస్తుతం అడ్వకేట్ సాదం సంపత్ ప్రత్యేక చొరవతో వాదోప వాదాల తర్వాత బుదవారం తుదితీర్పును ప్రకటిస్తూ జడ్జి విద్యార్థి నాయకులపై పెట్టిన కేసులను ఎలాంటి సాక్షాదారాలు లేని కారణంగా ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం నిరూపించలేకపోయిందనే కారణంగా ఒక కేసును కొట్టివేయడం జరుగుతుందని జడ్జి తీర్పుని ఇవ్వడం జరిగిందని అన్నారు.అనంతరం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ మాపై అక్రమంగా పెట్టిన కేసును కొట్టివేసినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.రాబోయే రోజులలో విద్యారంగా సమస్యలపై శాంతియుతంగా అనేక కార్యక్రమాలు ధైర్యంగా నిర్వహిస్తామని అని అన్నారు.ఏబీవీపీ పూర్వ కార్యకర్త ప్రస్తుతం బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింత కింది సంతోష్ మాట్లాడుతూ ఈ యొక్క ఒక తీర్పు గత ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని అన్నారు.విద్యార్థి నాయకులపై గతంలో పెట్టిన అనేక అక్రమ కేసులు ఈ విధంగానే కొట్టుడు పోతాయని ధీమా వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ కాలంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయలను విడుదల చేయాలని శాంతియుతంగా చేసిన ధర్నా కేసును కూడా గత నెల క్రితం సాక్షాధారాలు లేని కారణంగా కోర్టు కొట్టేసిందని న్యాయమే గెలిచిందని అని అన్నారు.పూర్వ ఏబీవీపీ నాయకుడు ప్రస్తుత బీజేవైఎం జిల్లా ప్రధాన ఉల్లెంగుల రాజు మాట్లాడుతూ మాపై పెట్టిన అక్రమ కేసులను కొట్టివేయడం సంతోషకరమని కేసీఆర్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన గత రెండు సంవత్సాల నుండి ఈ కేసువల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నమని చివరకు న్యాయమే గెలిచిందని అన్నారు.గత ప్రభుత్వం మెడికల్ కళాశాల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన అక్రమ కేసును ఎదుర్కొన్న విద్యార్థి నాయకులలో చింతకింది సంతోష్ ,ఉల్లెంగుల రాజు,తోట హృతిక్ సాయి,తాండ్ర అభినయ్,పగిడిపల్లి కార్తీక్ గుంటుపల్లి కార్తీక్,పాల్వాయి కార్తీక్ కపిల ఆదిత్య,సాయి ప్రశాంత్ ఉన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమం సజావుగా నిర్వహించాలి

**గణేష్ చతుర్థి,మిలాద్-ఉన్-నబీ పండుగలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం నాడు జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్(రెవెన్యూ) రోహిత్ సింగ్,డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జనగామ,ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు కొమురయ్య,వెంకన్న, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,ముస్లిం శాంతి కమిటీ సభ్యులతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు,నిమజ్జనం కార్యక్రమాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీన వినాయక చవితిని పురస్కరించుకొని జిల్లాలో మొత్తం 781 చెరువులు ఉన్నాయని,దాదాపుగా జిల్లాలో 1200 గణేష్ ప్రతిమల నిమజ్జనం జరుగుతుందని తెలిపారు.పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలని,ఈ 9 రోజులు షిఫ్టుల వారీగా పని సమయాలను కేటాయించాలని మునిసిపల్ కమిషనర్ కు సూచించారు.నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు తెరవరాదని,అమ్మకాలు చేపట్టరాదని,నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారికి సూచించారు.డివిజనల్ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి,ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించాలని ఆర్డీఓలకు సూచించారు.నిమజ్జనంలో పాల్గొనే గజ ఈతగాళ్లకు ఒకే రకమైన టీ-షర్టులను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారికి సూచించారు.నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు,కుంటలు, రిజర్వాయర్ ల వద్ద పరిరక్షణకు సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు.అగ్నిమాపక,విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.వైద్య శాఖ అధికారులు నిమజ్జనం రోజు హెల్త్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సూచించారు.గణేష్ ఉత్సవాల నిర్వహణ కోసం విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోలీస్, (ఉచిత విద్యుత్ కోసం )విద్యుత్ శాఖల ముందస్తు అనుమతులు పొందాలన్నారు.అలాగే 9,10,11వ రోజులలో నిమజ్జనాలు ఎక్కువగా జరుగుతుండడంతో పోలీసు పోర్టల్ లో ఆయా రోజుల,సమయాల వివరాలను నమోదు చేయాలని, తద్వారా ప్రణాళికాబద్ధంగా నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవచ్చన్నారు.మహిళలు, చిన్నారులు జాగ్రత్త చర్యలు పాటించాలని,ప్రతి గణేష్ మండపం వద్ద కమిటీ వారు చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.నిమజ్జన సమయం లో అప్రమత్తంగా ఉండాలని,ఈ రెండు పండుగలను మంచిగా,కలిసిమెలిసి,భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. వినాయక ఉత్సవ రోజుల్లో ఎటువంటి అవాంతరాలు వాటిల్లకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాధ్యత వహించాలని,వాలంటీర్లను నియమించుకోవాలన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదన్నారు.చిన్న స్పీకర్ లను ఏర్పాటు చేసుకోవచ్చని,రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు స్పీకర్ లను పెట్టకూడదని పేర్కొన్నారు.ఎక్కువ ధ్వనితో లేకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులను విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతులను ప్రతిష్టించాలని, వాటిని ప్రోత్సహించాలని సూచించారు.వినాయక ఉత్సవాల భద్రతకు సంబంధించి,పోలీసు, మునిసిపల్,అగ్ని మాపక శాఖ, నీటి పారుదల శాఖ,వైద్య శాఖ, విద్యుత్,తదితర శాఖల అధికారులు,సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ, ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం శాంతి కమిటీ సభ్యుల సహకారాలతో శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమం,మిలాద్-ఉన్-నబీ పండుగలను సజావుగా జరుపుకునేలా చూడాలని తెలిపారు.ఈ సమన్వయ సమావేశంలో జనగామ, వర్ధన్నపేట,ఘనపూర్ స్టేషన్ ఏసీపీలు పార్థసారధి,నర్సయ్య, భీమ శర్మ,విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్,డీపీఓ స్వరూప, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,సంబంధిత శాఖల అధికారులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,ముస్లిం శాంతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లకు శుభాకాంక్షలు

**మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/స్టేషన్ ఘన్పూర్:**

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ ఐదుని పురస్కరించుకొని నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.తల్లిదండ్రులు జన్మనిస్తే.. భవిష్యత్తును ఇచ్చేది గురువేనని పేర్కొన్నారు.మనకు విద్యాబుద్ధులు నేర్పించి.. అజ్ఞానపు చీకట్లను తొలగించిన గురువులను స్మరించుకునే శుభదినం సెప్టెంబర్ 5 అన్నారు.పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర భాధ్యతను నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కొనియాడారు.విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలోని ఉపాధ్యాయులు,విద్యార్థుల సంక్షేమం,అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయని ఎమ్మెల్యే కడియం పేర్కొన్నారు.

# సరిపోని సరుకులు తీసుకెళ్లి సోషల్ మీడియాలో హల్చల్



### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి విమర్శలు

### దాడులను తెలంగాణ ప్రజలు ఖండిస్తున్నారు

### మంత్రి సీతక్కపై ఎమ్మెల్సీ నవీన్ విసర్లు

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**




వరద బాధితులను ఆదుకోవడానికి బీఆర్ఎస్ నాయకులు మానవతా దృక్పథంతో ముందుకు వస్తే కాంగ్రెస్ నాయకులు దాడులు చేస్తున్నారని దీనిని యావత్తు తెలంగాణ సమాజం ఖండిస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒక కుటుంబానికి కూడా సరిపడా సరుకులు తీసుకెళ్లకుండా సోషల్ మీడియాలో సాయం చేసినట్టు కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసుకుంటుందని నవీన్ కుమార్ రెడ్డి వ్యంగ్యంగా మాట్లాడారు.వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సాయం పదివేల రూపాయలు సొంతంగా చేస్తున్నారా లేదా ప్రభుత్వం నుండి ఇస్తున్నారా స్పష్టత ఇవ్వాలని అన్నారు. బాధితులకు కనీసం రెండు నెలలకు సరిపడా సరుకులు సరఫరా చేస్తే న్యాయం జరుగుతుందని అన్నారు. పదివేల రూపాయలు ప్రభుత్వం నుండి ఏమాత్రం సరిపోవని నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రి సీతక్క గతంలో వరదల సమయంలో ఎన్నో మాటలు మాట్లాడారని ఆనాడు హెలికాప్టర్ ఇస్తే సాయం చేస్తానని అడిగినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రభుత్వము మంత్రులు అధికారము హెలికాప్టర్లు కూడా మీ వద్దే ఉన్నాయని మరి ఎందుకు సాయం చేయడం లేదని మీడియా ముఖంగా మంత్రి సీతక్కను ప్రశ్నించారు.ముందస్తు సమాచారం ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం : పువ్వాడ అజయ్ వరద వస్తుందని ఖమ్మం ప్రజలకు ముందు చెప్పలేదు. ఇదే ప్రభుత్వ ఫెయిల్యూర్ అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. శనివారం 21 అడుగులకు నీటిమట్టం చేరింది, 21 అడుగులకు చేరిన ఒక ఇల్లు కూడా మునగదన్నారు. కాకపోతే నీటిమట్టం 18 అడుగులకు చేరగానే మైకులలో అనౌన్స్మెంట్ ఇచ్చి ట్రాక్టర్లు వ్యాన్లు తీసుకొచ్చి ప్రజలను సామగ్రితో సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.ఆదివారం ఉదయం 33 అడుగులకు నీటిమట్టం చేరింది.అప్పటికి ప్రభుత్వం ఎలాంటి హెచ్చరికలు చేయలేదని ఆరోపించారు. ప్రజలే స్వచ్ఛందంగా అయ్యో రామచంద్ర అని అనుకుంటూ వారి సోమాగ్రిని వదిలేసి వేరే ప్రాంతంలోకి వెళ్లిపోయారన్నారు. మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని ప్రజల నుంచి వస్తున్న ప్రధాన ఆరోపణ. రిలీఫ్ మెజర్స్ తీసుకోవడంలో బాధితులకు ఆహారం, నీళ్లు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. సమస్యల నుంచి డైవర్ట్ చేయడానికి ముఖ్యమంత్రి నాపై తప్పుడు ఆరోపణలు చేశారని పువ్వాడ అన్నారు.

# నియోజక వర్గంలో ఎమ్మెల్యే పల్లా పర్యటించాలి

### బాధితులకు అండగా నిలబడాలి,ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి

### సామాజిక సేవా కార్యకర్త వంగ భీమ్ రాజ్ యాదవ్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రోడ్డు రవాణా వ్యవస్థతో పాటు ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందేలా జనగామ నియోజక వర్గంలో జనగామ ఎమ్మెల్యే పర్యటించి బాధితులకు అండగా నిలబడాలి,ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని సామాజిక సేవా కార్యకర్త వంగ భీమ్ రాజ్ యాదవ్ కోరారు.వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం లో భారీ వర్షాలకు రోడ్లు తెగి ప్రజా రవాణా స్తంభించినా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రజలు వైరల్ ఫీవర్స్ తో ఇబ్బందులు పడుతున్నారని,గ్రామీణ స్థాయి,మండల స్థాయి,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలలో డాక్టర్ల పర్యవేక్షణ చూడవలసిన బాధ్యత జనగామ ఎమ్మెల్యే కు ఉందని,దయచేసి వీటిపై వెంటనే స్పందించాలని కోరారు.జనగామ నియోజకవర్గ స్థాయిలో ఎంత వ్యవసాయం నష్టం జరిగిందొ తెలుసుకుంటూ రైతులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే జనగామ పట్టణంలో వర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు ఇక్కట్లకు పాలవుతున్నారు.వడ్లకొండ రహదారిలో రోడ్డు రవాణా వ్యవస్థ దెబ్బతిందని,ఇలా జనగామ నియోజకవర్గంలో జరిగిన నష్టాలపై వెంటనే జనగామ ఎమ్మెల్యే పర్యటించి ప్రభుత్వానికి నివేదికను అందించి ప్రజలకు అండగా నిలవాలని జనగామ ప్రజల తరఫున జనగామ పౌరునిగా వేడుకుంటున్నానన్నారు.రాజకీయాలకతీతంగా ప్రస్తుత విపత్కాలంలో దయచేసి వెంటనే జనగామ నియోజకవర్గం స్థాయిలో మండల వారీగా గ్రామస్థాయిలో జరిగిన నష్టాన్ని వెంటనే పర్యవేక్షించి ప్రభుత్వ నివేదిక అందించి ప్రజలకు జరిగిన నష్టాన్ని రైతులకు ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకు జనగామ ఎమ్మెల్యే వెంటనే చొరవ తీసుకొని అధికారులతో మాట్లాడాలని,గ్రామస్థాయిలో నష్టం జరిగిన ప్రదేశాలలో పర్యటించాలని వేడుకున్నారు.